నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం | జూలై 17. 2024 | www.navatelangana.com

సీఎం సమీక్షలో 'కలెక్టర్'



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హైద్రాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి,మంత్రులు,రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసు కెళ్లేందుకు జరిగిన సమావేశం.

సూపర్ లగ్జరీ బస్సులో 36 లక్షల చోరీ

నవతెలంగాణ-జడ్చర్ల

హైదరాబాద్ నుంచి కడప వెళుతున్న సూపర్ లగ్జరీ బస్సులో 36 లక్షలు చోరీకి గురైనా సంఘటన జడ్చర్ల కొత్త బస్టాండ్ లో చోటు చేసుకున్నది. హైదరాబాద్ నుంచి కర్నూలు వెళుతున్న విద్యుత్ శాఖ ఉద్యోగి దామోదర్ తన పిఎఫ్ డబ్బులు డ్రా చేసుకొని తన బంధువుల అవసర నిమిత్తం ఇచ్చి రావడానికి కర్నూలు బయలుదేరాడు తనను మొదటి నుంచి అనుసరిస్తున్న దుండగులు అదును చూసి బ్యాగులో ఉన్న డబ్బులు తీసుకొని డబ్బులు స్థానంలో వాటర్ బాటిల్లను పెట్టడం జరిగింది. జడ్చర్ల కొత్త బస్టాండ్ లో టిఫిన్ చేయడానికి దిగే క్రమంలో బ్యాగును తీసుకోగా బరువులో తేడా గమనించిన దామోదర్ తెరిచి చూడగా అందులో డబ్బులు లేవు.ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దామోదర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి బస్సులో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి పట్టుకుంటామని తెలిశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పెర్కొన్నారు.

అటానమస్‌తో ఉన్నత విద్యకు మహర్దశ

- ఉమ్మడి జిల్లాలో రెండు డిగ్రీ కళాశాలలకు అటానమస్ గుర్తింపు
- డిగ్రీ కోర్సులు, మౌలిక వసతులు పెరిగే అవకాశం
- పాలెం సుబ్బయ్య కల నెరవేరే అవకాశం
- విస్తృతమైన నాణ్యమైన విద్యను అందిస్తాం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల కు అటానమస్ గుర్తింపు లభించింది. అటానమ స్ గుర్తింపు రావడంతో యూజీసీ నుంచి అధిక నిధులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలోనే మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాలకు ఈ గుర్తింపు వచ్చింది. ఇప్పుడు అదనంగా ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలతో పాటు జేపీఎన్సీఈ కళాశాలకు సైతం ఈ గుర్తింపు లభించడం విశేషం. ఈ రెండింటితో పాటు నాగర్ కర్నూల్ జిల్లా పాలెం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాకు సైతం అటానమస్ లభించింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 23డిగ్రీ కళాశాలలున్నాయి. ఇందులో నుంచి మూడింటికి అటానమస్ లభించగా మరో 21 డిగ్రీ కళాశాలలు పాలమూరు యూనివర్సిటీ పరిధిలో పనిచేస్తాయి.

అటానమస్ గుర్తింపు రావడంతో కళాశాలలకు పూర్వ వైభవం వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు ప్రొఫెసర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో నిధులు ఇస్తోంది. ఈ నిధులతో కళాశాల భవన నిర్మాణంతో పాటు ఆధునాతన డిగ్రీ కోర్సులను సైతం ఏర్పాటు చేసే అవకశాలు ఉన్నాయి. బోధన బోధనేతర సిబ్బందిని నియమించుకోవచ్చు. ముఖ్యంగా హాస్టల్ ఏర్పాటు చేస్తే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. కార్పొరేట్ కళాశాలలు విద్యను వ్యాపారీకరణ చేస్తున్న తరుణంలో ఈ కళాశాలకు అటానమస్ గుర్తింపు రావడం సంతోషించదగ్గ పరిణామం.ముఖ్యంగా పాలెం లో ఉన్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ను 60 సంవత్సరాల క్రితం అప్పటి నిస్వార్థనాయకులు పాలెం సుబ్బయ్య ఈ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. అప్పటినుంచి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ నేడు అటానమస్ స్థాయికి ఎదిగింది. పాలెం డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం 260 మంది విద్యార్థులు ఉన్నారు. బీఎస్సీ,బీజెడ్సీ , కంప్యూటర్ సైన్స్ ,బీఏ, బీఏఎల్ పీజీ తెలుగు వంటి గ్రూపులు ఉన్నాయి. ఇక్కడ 16 మంది బోధన సిబ్బంది ఐదుగురు బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. అటానమస్ వస్తే డైరీ పౌల్ట్రీ వెటర్నరీ ఫిషరీస్ మైక్రోబయాలజీ పీజీ వంటి విద్యా అవకాశాలు వస్తాయి. ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది.గతంలో డిగ్రీ కళాశాలకు అటానమస్ కల్పించి బడ్జెట్ కేటాయించడంలో వివక్ష కనపరిచారు. ఈసారైనా యూజీసీ గుర్తించిన కళాశాలలకు యూనివర్సిటీ పరిధిలోని విద్యాసంస్థలకు అధిక నిధులు కేటాయించి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని పలు విద్యాసంఘాలు ప్రొఫెసర్లు కోరుతున్నారు.



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు డిగ్రీ కళాశాలలకు అటానమస్ గుర్తింపు లభించింది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల, నాగర్ కర్నూల్ జిల్లాలోని పాలెం లో నెలకొన్న శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాలకు అటానమస్ గుర్తింపు లభించింది. ఉన్నత విద్య అందించడంతోపాటు డిగ్రీలో కోర్సులు అనేకం అందుబాటులోకి వస్తాయి. ముఖ్యంగా అటానమస్ స్ గుర్తింపు లభించడం వల్ల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అధికంగా కేటాయించే అవకాశాలు ఉన్నాయి. పాలెంలో ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందడానికి కృషిచేసిన పాలెం సుబ్బయ్య కల నెరవేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అటానమస్ రావడం ఆహ్వానించదగ్గ పరిణామం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసి రెండు డిగ్రీ కళాశాలకు అటానమస్ కల్పించడం ఆహ్వానించదగ్గ పరిణామం. ముఖ్యంగా ఈ అవకాశంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక డిగ్రీ కోర్సులు అందుబాటులోకి వస్తాయి. అధిక బడ్జెట్ కేటాయిం చడం వల్ల విద్యాసంస్థల్లో మౌలిక వసతులు సైతం ఏర్పాటు చేయబడతాయి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో విద్యాసంస్థలలో మెరుగైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని కోరుతున్నాం.

పెబ్బేటి మల్లికార్జున్ అసిస్టెంట్ ప్రొపెసర్

నిధులు కేటాయించక పోవడం దారుణం



కేంద్ర ప్రభుత్వం యునైటెడ్ గ్రాండ్ కమిషన్ ద్వారా గుర్తించి ఆ తర్వాత నిధులు కేటాయించడంలో వివక్ష చూపిస్తున్నది. అటానమస్ లోనూ ప్రతి జరుగుతుంది. విద్య రంగానికి కేటాయించే నిధులు తగ్గించడం ద్వారా అటానమస్ కళాశాలకు. అధిక నిధులు రావడం లేదు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అటానమస్ కళాశాలలకు అధిక నిధులు కేటాయించి మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

ప్రశాంత్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు

పాలెం సుబ్బయ కల నెరవేరబోతున్నది



శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు అటానమస్ రావడం సంతోషకరం. 60 సంవత్సరాల క్రితం పాలెం సుబ్బయ్య ఈ కళాశాలను ఏర్పాటు చేశారు. పటానమస్రావడంతో ఆనాటి కల నెరవేర బోతుంది.ఈ ప్రాంత విద్యా ర్థులకు ఉన్నత విద్య నాణ్యమైన విద్య ప్రభుత్వ విద్య అందుతుంది. ఈ ప్రాంత ప్రజలు ఈ కళా శాలలో చేరి నాణ్యమైన విద్య అందుకోవాలని కోరు తున్నాం. ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు. నిరంతర కృషి వల్లనే అటానమస్ వచ్చింది.

విద్యారాణి , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పాలెం

కారు టైర్లు చోరీ

నవతెలంగాణ జడ్చర్ల

జడ్చర్ల మండలం మాచారం గ్రామంలో వట్టిపల్లి నరేందర్ రెడ్డి ఇంటి ముందు పార్కు చేసిన కారు యొక్క నాలుగు టైర్లు , డెస్కు సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తీసుకొని వెళ్లారు.వాటి యొక్క విలువ 40 వేల రూపాయలు ఉంటుందన్నారు.దొంగలను పట్టుకుని నాకు న్యాయం చేయాలని వట్టిపల్లి నరేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శివానంద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

నేడు పండుగ సాయన్న విగ్రహావిష్కరణ

నవతెలంగాణ - హన్వాడ

మండల కేంద్రంలో బహుజన వీరుడు పండుగ సాయన్న విగ్రహావిష్కరణ ఉదయం 11 గంటలకు ఉంటుందని బహుజన విద్య కమిటీ అధ్యక్షులు పల్లె ముని యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీ బండ ప్రకాష్ ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, వాకటి శ్రీహరి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్‌నగర్ పార్ల మెంటు సభ్యురాలు డీకే అరుణ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి ముదిరాజులు బహుజనులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పిల్లలను అంగన్వాడీ సెంటర్లో చేర్పించాలి

- సూపర్వైజర్లు సావిత్రి ,కల్పన



నవ తెలంగాణ- మిడ్జిల్

మూడు సంవత్సరాలు నిండిన ప్రతి పిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని అంగన్వాడీ సూపర్వైజర్లు సావిత్రి, కల్పన అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అమ్మ మాట, అంగన్వాడి బాటను మండల కేంద్రంతో పాటు దోనూరు, వెలుగొమ్ముల, బైరంపల్లి, తదితర గ్రామాలల్లో అంగన్వాడి టీచర్లు అంగన్వాడి విద్యార్థులు ఆయా గ్రామాలలో ప్రధాన వీధులగుంట తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వం పేద పిల్లల కోసం పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని అంగన్వాడీ సెంటర్లల్లోనే పౌష్టిక ఆహారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బాలాంతలకు, గర్భవతులకు, అంగన్ సాగర్ సెంటర్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు నర్మదా, తదితరులు పాల్గొన్నారు.

మొహ్రరంను తెలంగాణ సాంస్కృతిక పండుగ గుర్తించాలి



నవతెలంగాణ మహబూబ్ నగర్

మొహరంను తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతిక పండుగ గుర్తించాలని టీఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని వివిధ వార్డులలో కొలువన్న పీర్లను మొహ్రరం నిర్వాహకుల సంఘం నాయకులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహ్రరం పీర్ల పండుగను తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతిక పండుగగా గుర్తించాలని డిమాండ్ చేశారు.గతంలో పీర్ల చావిడికి మాన్యాలు ఉండేవని అటువంటి భూములన్ని అన్యాక్రాంతమైనావని వారు తెలిపారు.పీర్ల పేరు మీద ఉన్న భూముల్ని ఆక్రమించుకున్న వారు పీర్ల పండుగ నిర్వహణ కొరకు ఎలాంటి డబ్బులు చెల్లించటం లేదని ఆవేదన వెలిబుచ్చారు. పీర్ల మాన్యాలను అన్నిటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటిని పీర్ల పండుగ నిర్వహణ నిమిత్తం ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇతర తెలంగాణ సాంస్కృతిక పండుగలకు చెల్లిస్తున్న విధంగానే పీర్ల పండుగ నిర్వహణ కొరకు కూడా ప్రభుత్వం నిధులు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో పీర్ల చావిడీలు, మసీదులు సంచార వృత్తుల వారికి, ఇతర గ్రామాల నుండి వచ్చిన బాటసారులకు నిలువ నీడ నిచ్చేటివని వారు తెలిపారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల పీర్ల మసీదులన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. పీర్ల మసీదుల మరమత్తులకు నిధులు కేటాయించాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని బండ్లగిరి, పాత పాలమూరు జైలుకాన, ఏనుగొండ, పాన్ చౌరస్తా తదితర ప్రాంతాలల్లో ఉన్న పీర్లను దర్శించినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో మొహ్రరం నిర్వాహకుల సంఘం కన్వీనర్ జి గట్టన్న, టీఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్,సంఘం నాయకులు బాలకృష్ణ, పాషా పాల్గొన్నారు.

కంపచెట్లలో 'ఉపాధి కార్యాలయం '



నవతెలంగాణ - బాలానగర్

చెట్లు తొలగించటంలో చెట్లు పెంచడంలో జాతీయ గ్రామీణ ఉపాధి కార్యాలయం కంపచెట్లు పేరుకుపోయింది.ఉపాధి కార్యాలయం పని తన కార్యాలయం చుట్టూ చెట్లు పెరగటం వాటిని తొలగించకపోవడం విడ్డూరం ఉద్యోగరీత్యా కార్యాలయానికి రావటం.పోవటం తప్ప ఆఫీసు ఎలా ఉందని చూసుకోకపోవటం విడ్డూరమని స్థానికులు అంటున్నారు. తన ఇంటి ముందు ఇలా ఉంటే చేస్తారని ప్రశ్నిస్తున్నారు.రోజు ఉపాధి ప్రభుత్వ కార్యాలయానికి సిబ్బందిటెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యాలయం వచ్చి పోతారు పట్టించుకునే నాథుడే కరువయ్యారు సిబ్బందిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది.

విద్యుత్‌షాక్‌తోఆవు మృత్యువాత

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలో నీ మూడో వార్డు సరస్వతి నగర్ కాలనీ కమాన్ దగ్గర గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద గడ్డి మేస్తూ వెళ్లిన ఆవు ప్రమాదవశత్తు అర్తూ వచ్చి కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడ మృతి చెందింది. ఈ యొక్క ఆవు సరస్వతినగర్ కాలనీకి చెందిన ప్రతాప్ రెడ్డి ది చనిపోయిన ఆవు విలువ 53వేలు ఉంటుందన్నారు. తన ఆవు చనిపోవడానికి కారణం విద్యుత్ శాఖ వారి నిర్లక్ష్యమేనని తెలిపారు.కాబట్టి నాకు విద్యుత్ శాఖ తరపన గాని ప్రభుత్వం నాకు న్యాయం చేయాలని అన్నారు.అలాగే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరారు.

అంగన్వాడీ మెమోలను వెంటనే వెనక్కి తీసుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

అంగన్వాడీలకు ఇచ్చిన మెమోలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మంగళవారం డిడి జరిన భేగానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు నల్లవెల్లి కురుమూర్తి,సంఘం జిల్లా అధ్యక్షురాలు సరోజ జిల్లా అధ్యక్షులు డీప్లా నాయక్, నాయకులు రాజకుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ఎమ్మెల్యేల ఇళ్ళ ధర్నాకార్యక్రమం లో పాల్గొన్న వారికి జిల్లాలో 7 48 మందికి మెమోలు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర మంత్రి సీతక్కకు డైరెక్టర్ కి జిల్లా పీడీ స్థాయిలో అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చామని. అయినా సమస్యలు పరిష్కారం కానందున రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలోనూ ఎమ్మెల్యేల ఇండ్ల ముందు నిరసన కార్యక్రమం చేపట్టామని. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ మెమోలు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ఖండిస్తున్నామని అధికారులకు తెలిపారు. తక్షణమే మెమోలను వెనక్కి తీసుకో వాలని కోరారు.విషయంపై జరినబేగం స్పందిస్తూ అంగన్వాడీ వర్కర్లు మా పిల్లలని వారికి మా వంతు సహాయం చేస్తామని హామీని ఇచ్చారు. క్రిందిస్థాయిలో సిడిపివోలు సూపర్వైజర్లు అంగన్వాడి కార్మికులపై ఒత్తిడి తీసుకురావద్దని, వేధింపులకు పాల్పడరాదని, మెమోలు తీసుకోవాలని వారిపై ఒత్తిడికి పాల్పడితే ఆందోళన చేయాల్సి ఉంటుందన్నారు.ఆమెకు యూనియన్ నాయకులు తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్ కోసం విధిలేని పరిస్థితిలోనే ఆందోళన చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ స్పందించి వెంటనే జీవో విడుదల చేసి స్పష్టత ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ క్రింది స్థాయి అధికారులు ఇబ్బందులకు గురిచేసిన వేధింపులకు పాల్పడిన ఒత్తిడి గురిచేసిన తీవ్ర ఆందోళన పోరాటాలు చేస్తామని పీడీకి ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్ రావుకు కూడా వినతి పత్రం అందజేసి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరగా సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు ఇందులో యూనియన్ నాయకులు సీఐటీయూ జిల్లాభవన నిర్మాణ కార్మిక సంఘంజిల్లా నాయకులు వెంకటయ్య,వరదగాలన్న,గోనెల రాములు తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలో ఖానాపూర్ గ్రామనికి చెందిన బొక్క నర్సింములు(41) ప్రమాదవశాత్తు మరణించారు. మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ముస్తాఫా, రాజేందర్ రెడ్డి, రవి, బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల మండలం క్రిష్టారం గ్రామానికి చెందిన భాగం శివ సోమవారం ఉదయం 9 గంటలకు పని నిమిత్తం జడ్చర్లకు వెళ్లిన శివ సాయంత్రం 6 గంటలు అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో అందోలన చెందారు. శివ భార్య అనూష భాగం శ్రీశైలం కు ఫోన్ చేసి తెలపగా చుట్టుపక్కల బంధువుల దగ్గర వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. భాగం శివ కనిపించడం లేదని తమ్ముడు శ్రీశైలం విష్ణు ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రమోహన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాములు మానవ నేస్తాలు



నవతెలంగాణ -జడ్చర్ల

పాములు మానవ నేస్తాలు, ప్రకృతి లో ఒక భాగమే పర్యావరణ సమతుల్యత లో ప్రముఖ పాత్ర ప్రపంచ పాముల దినోత్సవం సందర్భంగా అవగాహనా కార్యక్రమం. ప్రపంచ పాముల దినోత్సవం సందర్భంగా స్థానిక డా. బి. ఆర్. ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల, వృక్షశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డా. సదా శివయ్య యూనిట్ 3, అసోసియేషన్ ఫర్ బయోడైవర్సిటీ కన్సర్వేషన్ అండ్ డెవలప్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఉదయ మెమోరియల్ స్కూల్ మరియు న్యూ సన్ రైస్ స్కూల్స్ లో పాములపై అవగాహన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావ రణంలో పాముల పాత్ర అమోఘమైనదని, ఆహారపు అలవాట్లలో తమవంతు పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పురాణహితిహాసలలో సైతం వాటి ప్రస్తావన ఉందన్నారు. అంతటి ప్రాశస్త్యం కలిగిన పాములను మానవులు నిర్దాక్షిణ్యంగా చంపేస్తున్నామని బాధను వ్యక్తం చేశారు. పాములలో ఉన్న రకాలు, విష సహిత, విష రహిత, అర్థ విష సర్పాల గురించి వాటి గుర్తింపు లక్షణాలు, అవి కాటేస్తే వచ్చే లక్షణాలు, ప్రథమ చికిత్స తదితర అంశాలను తెలిపారు. విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా పాములకు సంబంధించిన అనేక విషయాలను తెలియజేసారు. కార్యక్రమం అనంతరం ప్రత్యక్షంగా పాములను చూపించి విద్యార్థులలో భయాన్ని పోగొట్టారు. విద్యార్థుల చేత పట్టించారు. విచక్షణా రహితంగా పాములను చంపితే వచ్చే పర్యవసానాల గూర్చి విపులంగా వివరించారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం మధ్యాహ్నం న్యూ సన్ రైస్ స్కూల్ లో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోవాలంటీర్ రాహుల్, ఉదయ మెమోరియల్ స్కూల్ కరెస్పాన్డెంట్ బాద్మి వీణా శివకుమార్, రామనాథ్, కీర్తన, సన్ రైస్ స్కూల్ కరెస్పాండంట్ ఆయూబ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుల మతాలకు అతీతంగా 'మొహ్రరం' జరుపుకోవాలి



నవ తెలంగాణ- మిడ్జిల్

కుల మతాలకు అతీతంగా జరుపుకునే మొహరం వేడుకలు ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, గొడవలు సృష్టిస్తే చట్టం తన పని తాను చేస్తుందని జడ్చర్ల సీఐ నాగార్జున గౌడ్ అన్నారు. మిడ్జిల్ మండలంలోని బోయిన్పల్లి, మిడ్జిల్, వాడ్యాల , గ్రామాల చెందిన ముఖ్య నాయకులను మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా మొహర వేడుకలు గ్రామీణ ప్రాంత ప్రజలు జరుపుకుంటారని మిడ్జిల్ మండలంలోని అన్ని గ్రామాలలో మొహరం వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. పీర్ల దగ్గరకు వెళ్లకుండా దూరంగా ఉండి ఆడుకోవాలని యువకులకు సూచిం చారు. ఎంతో మంది భక్తిశ్రద్ధలతోటి మొహరం వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. మహిళలు బతుకమ్మ ఆడుతుంటే దూరంగా ఉండాలని దొడ్డు కట్టెలతో కాకుండా యువకులు ఆడుకోవాలని సూచించారు. మున్ననూరు ,బోయిన్పల్లి గ్రామాల పేర్లు వాడ్యాల్ గ్రామానికి వచ్చినప్పుడు అన్ని గ్రామాల ప్రజలు శాంతియుత వాతావరణంలో ఆడుకోవాలని సూచించారు. పీర్ల పండుగలో వ్యక్తిగత కక్షలు మనసులో పెట్టుకొని గొడవలు సృష్టించాలని చేస్తే చట్టపరంగా ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని తెలిపారు. మొహరం వేడుకలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ఐ అశోక్ బాబు, ఏఎస్ఐ బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు బాలయ్య, బుచ్చయ్య, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు శ్రీనివాసులు, రషీద్, మల్లయ్య జహీర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

30 పడకల ఆస్పత్రిలో సిబ్బంది కొరత

- రోజురోజుకు పెరుగుతున్న రోగుల సంఖ్య
- విధుల్లో ఒకే డాక్టర్. మరొక డాక్టర్ సెలవులు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇద్దరు దేకో



నవతెలంగాణ- బాలానగర్

జాతీయ రహదారిపై ఉన్న బాలానగర్ మండల కేంద్రంలో పెద్ద ఆస్పత్రి ఉండాలని మాజీ జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి 2016లో 30 పడకల ఆసుపత్రి నిర్మించాలని శంకుస్థాపన చేశారు.జాతీయ రహదారిపై ఉంది 37 గ్రామ పంచాయతీలు ఉన్నాయి రోగులకు సౌకర్యం అందించడానికి ప్రభుత్వాసుపత్రిని శంకుస్థాపన చేశారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 2022 రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు. ప్రారంభించారు సరిపోను సిబ్బందిని కేటాయిస్తానని సమకూరుస్తానని హామీ ఇచ్చారు.నాటి నుంచి నేటి వరకు సిబ్బంది లేకపో వడంతో గ్రామీణ ప్రాంతాల రుగులు ప్రైవేట్ ఆర్ఎంపీ డాక్టర్లను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వాస్పత్రిలో రవితేజ విధుల్లో ఉన్నారు.సుస్మిత డాక్టర్ లీవ్ లో ఉండటంతో రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది 30 పడకల ఆస్పత్రిలో విధులు నిర్వహి స్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వైద్య సిబ్బందిని నియమించాలని స్థానిక రోగులు కోరుతున్నారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న రవితేజ డాక్టర్ రోజు ఓపీ 200 మంది వస్తున్నారని తెలిపారు. స్థానిక రోగుల కంటే ఇతర రాష్ట్రాలకు చెందిన రోగులు కూడా ఆసుపత్రికి వచ్చి వైద్యం చేసుకుంటున్నారని తెలిపారు.



అమ్మమాట- అంగన్‌వాడీ బాట ప్రారంభం



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలో మంగళవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీవో భారతి మాట్లాడుతూ రెండున్నర సంవత్స రాలు దాటిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లి దండ్రులను కోరారు. అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమం 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆత్మకూరు పట్టణంతో పాటు మూలమల్ల గ్రామంలో ర్యాలీలు నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు, ఆయా కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన మట్టి ఇల్లు



నవతెలంగాణ-ఆత్మకూర్

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆత్మకూరు పట్టణంలోని మూడో వార్డుకు చెందిన గొల్ల చెన్నమ్మ మట్టి ఇల్లు మంగళవారం కూలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న వస్తువులు, సామాగ్రి దెబ్బతి న్నాయని, ఇంట్లో ఉన్నవారు అప్రమత్తతో బయటికి రావడంతో ప్రమాదం తప్పింది. నిరుపేద అయిన గొల్ల చెన్నమ్మను ప్రభుత్వ ఆదుకోవాలని కౌన్సిలర్ అశ్విని కుమార్ కోరారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించి కమిషనర్ పూర్ణచందర్‌రెడ్డి, చైర్మన్ పుట్టపాకల మహేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ కట్ చేసి వారి అకౌంట్లో జమ చేయాలని, ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేసి అందరికీ కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం దుస్తులు ఇచ్చి కుట్టు కూలి ఇవ్వ లేదన్నారు. ఆగస్టు 15 వరకు రెండు జతల బట్టలు, సబ్బులు, నూనె, చెప్పులు, చేతులకు గ్లౌజులు, బూట్లు, ఇతర పనిముట్లు ఇవ్వాలన్నారు. గతంలో పారాలు ఇచ్చారు కానీ కర్రలు ఇవ్వలేదని ఒక్కొక్క కర్రకు రూ.160 ఉంటుందని వాటిని మున్సిపాలిటీ నుండే ఇవ్వాలని, వాటర్ వర్కర్స్ కు ఎనిమిది గంటల పని అమలు చేయాలని, వారికి వారాం తపు, పండుగ సెలవులు ఇవ్వాలని, అదనపు విధులు కేటాయించరాదని డిమాండ్ చేశారు. గుంపుగట్టు ట్యాంకు, వనపర్తి పట్టణంలోని వాటర్ ట్యాంకుల వద్ద కార్మికులకు రెస్టురూంలు ఏర్పాటు చేయాలన్నారు. కేటగిరీల వారీగా జీతాలు చెల్లించాలని తండ్రులకు బదులు పనిచేస్తున్న కార్మికుల పేరు నమోదు చేయాలన్నారు. గతంలో పనిలోకి తీసుకున్న 22 మంది కార్మికులకు మిగితా కార్మికుల్లా జీతాలు చెల్లించి పీఎఫ్, ఈఎస్ఐ కట్ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, విధుల్లో గాయపడ్డ కార్మికులకు వైద్య సహాయంతో పాటు వారు కోలుకునే వరకు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్యాంకులు కడగడానికి బూట్లు, గ్లౌజులు ఇవ్వాలని, మున్సిపల్ చైర్మన్, కమిషనర్, యూనియన్ నాయకులను పిలిచి జాయింట్ మీటింగ్ పెట్టాలని వారు కోరారు. స్పందించిన కమిషనర్, చైర్మన్ మాట్లాడుతూ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రయ్య, యూనియన్ గౌరవాధ్యక్షులు గద్దం కురుమయ్య, యూనియన్ శానిటరీ వర్కర్స్ అధ్యక్షుడు మౌలాలి, కార్యదర్శి గోపాల్, శానిటరీ కోశాధికారి యాదగిరి, వాటర్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శాంతయ్య, కోశాధికారి సురేందర్, నాయకులు మూర్తి, నరేష్, మన్యం, పద్మ, వెంకటయ్య, శాంతమ్మ, శానిటరీ వర్కర్స్, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ జీవోను సవరించాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

రైతులకు ప్రయోజనకరంగా రుణమాఫీ జీవోను సవరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక భారం తగ్గించుకునేందుకే కొర్రీలు పెడుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన జీవో నెంబర్ 567 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల అంశాలను సవరించి రూ. 2లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధికలిగేలా సవరించాలన్నారు. జీవో ప్రకారం రేషన్ కార్డ్ ఆధారితంగా ఉన్న వారందరినీ ఒకే కుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికి రుణమాఫీ వర్తింపజేయడం వల్ల, కుటుంబంతో విడిపడిన వారికి రుణమాఫీ వర్తించకపోవడంతో చాలామంది లబ్దిదారులకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఆధార్ కార్డు, పాస్‌బుక్ డేటా, రేషన్ కార్డు డేటా ఒకటిగా ఉన్న వారికే వర్తింపజేశారని తెలిపారు. ఆధార్ కార్డు లేని వారు, ధరణి సమస్యల వల్ల 15 లక్షల మంది పాస్ పుస్తకాలు రాలేదన్నారు. రేషన్ కార్డులేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయం కోసం రుణం తీసుకున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, జైంట్ లేయ బిలీటి గ్రూప్, రైతు మిత్ర గ్రూప్, కౌలు రైతు దార్లకు ఇచ్చిన లోన్ రుణమాఫీ వర్తించదని ప్రకటించడం సరైనది కాదన్నారు. వాస్తవానికి ఈ నాలుగు గ్రూపులోని వారు అత్యంత పేదలే కాక దళిత, గిరిజన, వెనకబడిన వర్గాలు వారు ఉన్నారన్నారు. కాబట్టి ఈ గ్రూపులో కూడా వర్తింపజేయాలన్నారు. రీషెడ్యూల్ చేసిన రుణాలు కూడా రుణమాఫీ వర్తించదని నిబంధన పెట్టడం సరైనది కాదన్నారు. అదేవిధంగా రూ.2 లక్షలకు మించి రుణం పొందిన వారు, రెండు లక్షల పైన ఉన్న అప్పు చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని నిబంధన పెట్టడం కూడా సరికాదన్నారు. పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు, నాలుగు గ్రూపులకు, కౌలు రైతులకు, రీషెడ్యూల్ చేసిన వారికి ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

రైతుల ఆశలను వమ్ము చేయెుద్దు

- మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య

నవతెలంగాణ-మదనాపురం

సమృద్ధిగా నీరు వదిలితే పంటలు పండించుకోవచ్చని ఆశతో ఎదురు చూస్తున్న రైతుల ఆశలను వమ్ము చేయెుద్దని మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన మదనాపురం మండలంలోని సరళాసాగర్ ప్రాజెక్టును సందర్శించి నీటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల రోజుల నుంచి అధికార పార్టీ నాయకులు పంపుహౌజ్ నుంచి మోటార్ల ద్వారా సరళాసాగర్ జలాశయాన్ని నింపుతుండటంతో రైతులు తమ పొలాలను సాగుకు సిద్ధం చేస్తున్నారన్నారు. నారుమల్లు వేసుకున్న రైతులు సరళాసాగర్ నుంచి నీరు విడుదల అవుతుందా లేదా అని వారు అయోమయంలో ఉన్నారన్నారు. సకాలంలో నీటి విడుదల చేయక పోతే ఇబ్బందులు తలెత్తుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి పొలాలకు నీరు వదిలి రైతులకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ శ్రీనివాసులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, కొత్తపల్లి మాసన్న, రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

- మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ

నవతెలంగాణ-అమరచింత

పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ తెలిపారు. మంగళవారం పట్టణంలోని సౌరమ్మదేవి ఆలయం సమీపంలోని బోరును రిపేరు చేసి కొత్త మోటారు బిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని బీసీ కాలనీలో కొంతకాలంగా మంచినీటి సమస్య తీవ్రతంగా ఉందని ఆ కాలనీ వాసులు ఆందోళన చేసిన నేపథ్యంలో తక్షణమే చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, సిబ్బంది హరికృష్ణ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించండి

అమరచింత: అమరచింత మునిసిపాలిటీలోని ఐదో అవార్డులో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలంటూ మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు కాలనీ యువకులు ధర్నా నిర్వహించారు. అనంతరం అమరచింత మున్సిపాలిటీ కమిషనర్, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు అరుణ్ కుమార్, ఫిరోజ్, శ్యామ్ మాట్లాడుతూ గత 40 ఏళ్ల నుంచి ఇందిరా ప్రియదర్శిని కాలనికి చెందిన ప్రభుత్వ స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రియదర్శిని కాలనీలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఇతరులు ఆక్రమించకుండా కాపాడాలని తహసిల్దార్ షేక్ చాంద్ పాషా కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం, సురేష్, కురుమన్న, గోపి, విజయ్, చరణ్, సంజయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాల నుంచి నష్టపోకుండా చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ప్రజలు భారీ వర్షాలకు నష్టపోకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టా లని సిపిఐ, సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ నాయకులు అన్నారు మంగళవారం వనపర్తి పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐదు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తాయనం వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో పలు చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులు కుంటలు కే ఎల్ ఐ బీమా జూరాల కాలువల దెబ్బ తినకుండా కాపాడాలని వారు కోరారు చెరువు, కుంటల కట్టలు, పంట, పాటు కాలువలు వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. ప్రాజెక్టులు కాలువలు జమ్మూ మట్టి పెరిగి పోయిందని కాలువల గట్లు దెబ్బతిన్నాయని ఇదిలా ఉండగా నీళ్ల వదిలితే తెగిపోయే పరిస్థితి ఉందన్నారు వర్షపు నీరు ప్రతి చుక్కను ఒడిసిపెట్టుకొని తాగునీటికీ సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. చాలామంది పేదలు ఇల్లు కట్టుకునే సోమత లేక శిథిలమైన ఇల్లులోనే నివాసం ఉంటున్నారని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారికి గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని ఇవ్వలేదని ఈ ప్రభుత్వమైనా వారికి ఇండ్లు ఇచ్చి నీడ కల్పించాలని వారు కోరారు ఇప్పుడు కురుస్తున్నటువంటి వర్షాలకు పారిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివిధ రకాల జబ్బుల బారిన పడే ప్రమాదం ఉందని వాటిని ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోష సహకార దర్శి గోపాలకృష్ణ సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు

- తోటల పెంపకానికి ప్రభుత్వ ప్రోత్సాహం
- ఆసక్తిగల రైతులు వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలి
- జిల్లా ఉద్యానవన శాఖాధికారి సురేష్



మొక్కలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఆయిల్‌పాం తోటల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి సురేష్ రైతులకు సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్‌పాం తోటల విస్తరణ పథకం కింద సాగు చేయదలచిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా ఆయిల్‌పాం క్లస్టర్ అధికారి లేదా ఉద్యానవన శాఖ అధికారిని సంప్రదించాలన్నారు. మంగళవారం పాన్‌గల్, ఆత్మకూర్ మండలాల్లో ఐదుగురు రైతులు 17 ఎకరాల్లో ఆయిల్‌పాం మొక్కలు నాటారన్నారు. రైతులకు ప్రోత్సాహకంగా నాలుగు సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం తోటల యాజమాన్యం నిమిత్తం ఎకరాకు రూ.4,200 ఇస్తుందన్నారు. వనపర్తి జిల్లా కడుకుంట్ల గ్రామంలో ఆయిల్‌పాం నర్సరీలో సంవత్సరానికి సరిపడా మొక్కలను పెంచి రైతులకు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో గత సంవత్సరం వరకు 4,868 ఎకరాల్లో ఆయిల్‌పాం మొక్కలు నాటామని, 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను సాగు లక్ష్యం 2,800 ఎకరాలుగా నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా రైతులు ఆయిల్‌పాం తోటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.

ఆరోగ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి

- అడిషనల్ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు



జూం మీటింగ్‌లో పాల్గొన్న వైద్యాధికారులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అడిషనల్ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు అధికారులకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రమోహన్ ఆదేశాల మేరకు మంగళవారం ఆయన మాత శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, సంక్రమిత వ్యాధులు, సీజనల్ వ్యాధులు, టీబీ, హెచ్‌ఎంఐపై వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జూం మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తిచేసి అందుకు సంబంధించిన రిపోర్టును హెచ్‌ఎం ఐఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ మంజుల, డాక్టర్ పరిమళ, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, జిల్లా డేటా మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, గిరిజ, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్, కొండ మహేశ్వర చారి, నర్సింగారావు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొహరం వేడుకలు



పీర్ల వద్ద చిన్నారులు

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం మొహరం వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కర్వెన గ్రామస్తులు పీర్ల చావిడీ వద్ద పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. యువకులు, చిన్నారులు అగ్ని గుండం చుట్టూ అలావ్ ఆడారు. పీర్లను డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

పీర్లను దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ఆత్మకూరు: మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్‌యాదవ్ దంపతులు మంగళవారం అమరచింత పట్టణంలోని పెద్దపీర్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పీర్లకు దటీలు, పూలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకు లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

వీపనగండ్ల: మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో మొహరం పండగ సందర్భంగా మంగళవారం పీర్ల చావిడి వద్ద ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ మాటాడుతూ గ్రామంలో స్వచ్ఛంద సేవా కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని గతంలో మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం, బాధిత కుటుం బాలకు ఆర్థిక సాయం అందజేయడంతోపాటు, యువతీ యువకులను ప్రోత్సహించేందుకు క్రీడాపోటీలు నిర్వహించామన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా హిందూ ముస్లింలు కలిసిమెలిసి జరుపు కొనే మొహరం పండుగ సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



పీర్లను దర్శించుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్



సంగినేనిపల్లిలో అన్నదానం చేస్తున్న యువకులు

బాధితురాలికి సరుకులు అందజేత



బాధితురాలికి నిత్యావసర సరకులు అందజేస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలం లోని కొన్నూర్ గ్రామానికి చెందిన చెట్టుకింద అలివేల ఇంటి పైకప్పు ఇటీవల కురుస్తున్న వర్షాలకు కూలిపోయింది. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన గూడూషా మంగళవారం అలివేలకు ఇంటి పైకప్పుకు కవర్లు రూ.10వేల విలువ గల నిత్యావసర సరుకులను గ్రామస్తుల అధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో నందిమళ్ల శ్రీనువాసులు, కుర్మన్న, మురళి, బాల్మీయ, ఆశన్న, పుట్ట మొగిలన్న తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు నిధులు విడుదల: ఐఎఫ్టియూ

నవతెలంగాణ -ఆత్మకూర్

గ్రామ పంచాయతీలు పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలకు ప్రభుత్వ నిధులు మంజూరు చేసినట్లు ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన ఆత్మకూరు పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో పెండింగ్ జీతాల కోసం,సమస్యల పరిష్కారం కోసం గత అనేక నెలలుగా గ్రామా మండల జిల్లా స్థాయిలలో అనేక సార్లు వివిధ రూపాలలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిందన్నారు. జూలై 5వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ర్యా లీలు , ధర్నాలు నిర్వహించడంతో పాటు ఈనెల 9న మహబూబ్నగర్ జిల్లా కు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశామన్నారు. 11న చలో హైదరాబాద్ రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యాలయాన్నికి రాష్ట్ర నలుమూలల నుంచి కదిలి వచ్చిన వందల మంది గ్రామపంచాయతీ కార్మికులతో ముట్టడించామన్నారు. ధర్నాలో పాల్గొన్న కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు, కార్మికులు రాష్ట్ర పంచా యతీరాజ్ డిప్యూటీ కమిషనర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించగా డిమాండ్లపై డిప్యూటీ కమిషనర్ స్పష్టమైన హామీ ఇస్తూ అందులో ప్రధానమైనది పెండింగ్ జీతాలు 10 రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీ మేరకు 12న గ్రాంట్ రిలీజ్ చేశారన్నారు.

జిల్లా పంచాయతీరాజ్ అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు వెంకట్రాములు, శివప్రసాద్ ,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని శంకరమ్మ పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మేస్త్రి కృష్ణయ్య తండ్రి సోమవారం నాడు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ మంగళవారం శంకరమ్మ పేటకు వెళ్లి మేస్త్రి కృష్ణయ్య తండ్రి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి, యూత్ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్, సీనియర్ నాయకులు మూలమల్ల ప్రవీణ్ రెడ్డి, కొత్తపల్లి మాసన్న, రాములు, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
బుధవారం | జూలై 17, 2024 | www.navatelangana.com



ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తాం..

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యం కోసం ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో నాగర్‌కర్నూల్ నుండి వయా తూడుకుర్తి మీదుగా ఎల్‌వీ.ప్రసాద్ కంటి ఆస్పత్రి, వనపర్తి వెళ్లే విధంగా ఏర్పాటు చేసిన బస్సును ఆయన ప్రారంభించారు. బస్సును నడిపి ప్రజల ఆకర్షితుడయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేక రూట్లలో బస్సులను రద్దు చేశామని, వాటి వివరాలను తెలుసుకొని ప్రతి గ్రామానికి మళ్లీ బస్సు సౌకర్యం కల్పించే విధంగా అధికారులతో చర్చించామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉచితం బస్సు ప్రయాణం సౌకర్యం మహిళలకు కల్పించామని, అదేవిధంగా 2,250 బస్సులను కొత్తగా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొని ఆదేశించిందన్నారు. డిపో పరిధిలో ఎన్ని కొత్త బస్సులు కావాలో అధికారులను అడిగి తెలుసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు పున: ప్రారంభం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలో మారుమూల గ్రామాలైన కొత్త యాపట్ల, చంద్రబండ తండాల మీదుగా గతంలో అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కొల్లాపూర్ కు వెళ్ళేది. ఈ ఆర్టీసీ బస్సు 2003లో నిలిపివేశారు. అప్పటి నుండి అచ్చంపేట డిపో మేనేజర్‌కు పలుమార్లు వినతిపత్రం సమర్పించిన స్పందన లేదని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు గ్రామ నాయకులు గ్రామస్తులు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక గ్రామాల ప్రజలు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలుపగా ఆయన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి అచ్చంపేట నుండి బయలుదేరే కొల్లాపూర్ చేరే ఆర్టీసీ బస్సును పున: ప్రారంభించాలని అచ్చంపేట డిపో మేనేజర్‌కు తెలిపారు. అచ్చంపేట డిపో మేనేజర్ బస్సు రూట్ పరిశీలించి మంగళవారం కొత్తగా యాపట్ల, చంద్రబండ తండాల మీదుగా కొల్లాపూర్ వెళ్లే ఆర్టీసీ బస్సును పున:ప్రారంభించారు. బస్సు రాకతో ఆయా గ్రామాల ప్రజలు, గిరిజనులు ఆనందాన్ని వెలిబుచారు. ఆర్టీసీ బస్సు పున: ప్రారంభించినందుకు మంత్రికి, చొరవ చూపిన ఎంపీపీకి, అచ్చంపేట డిపో మేనేజర్ కొత్త యాపట్ల ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, మారేడుమాన్ దిన్నె గ్రామ మాజీ సర్పంచులు వెంకటస్వామి గౌడు, శ్రీకృష్ణ చారి, చంద్రబండ తండా గ్రామ నాయకుడు కేతావత్ శంకర్ నాయక్, చంద్ర తండా సర్పంచ్ రామ్‌లాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు కేతావత్ గేమ్యా నాయక్, కేతావత్ భాస్కర్ నాయక్, హరిసింగ్ నాయక్, వేణుగోపాల్, గోపాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్, బాషా నాయక్, శంకర్ నాయక్, చందర్ నాయక్, బాలు నాయక్, గోపి నాయక్, సాయికుమార్, సతీస్ నాయక్, నితిన్ నాయక్, గ్రామ ప్రజలు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

సమాజ సేవలో సంతోష్ రెడ్డి..

- దళితవాడలో బోర్ డ్రిల్లింగ్
- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన దళితులు



నవతెలంగాణ - ఊరుకొండ

మానవసేవే మాధవసేవ అనే పరమార్థాన్ని గుర్తించి తాను సంపాదించిన ప్రతి రూపాయిలో సగం డబ్బులు ప్రజాసేవకు కేటాయించాలనే ఉద్దేశంతో ఊరుకొండ మండల కేంద్రంలోని ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి సమాజ సేవలో సంతోష్ రెడ్డి ముందు వరుసలో నిలబడుతానని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దళితవాడలో కాలనీ ప్రజల దాహం తీర్చడానికి తన సొంత డబ్బులతో బోర్ డ్రిల్లింగ్ చేయించారు. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా తన సాయశక్తుల కృషి చేస్తానని ఎవరికి ఆపద వచ్చిన నా వంతు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానని హామీ ఇచ్చారు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను ఆదుకోవడంలో తన తండ్రి చూపిన బాటలో నడుస్తానని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని సమాజ సేవే పరమావధిగా భావించి గ్రామ ప్రజలకు కోరిక మేరకు గ్రామంలోని దళితవాడల్లో బోర్లు వేయించామన్నారు. ఈ సందర్భంగా దళిత నాయకులు, కాలనీవాసులు వంగ సంతోష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంతం విజయుడు, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, లాలయ్య, చిన్న బాలయ్య టీజేఎస్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఆలకుంట వెంకటేష్, నాయకులు ప్రేమయ్య, లక్ష్మయ్య ప్రభు తేజ, గువ్వ ప్రశాంత్, బంగారయ్య, డాన్ శివ, నరేందర్, ఆంజనేయులు, ఆనంద్, పాల్గొన్నారు.

ఇల్లు లేని ఒంటరి మహిళకు రేకులు, నిర్మాణ సామగ్రి అందజేత



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామం పంచాయతీ పరిధిలో అంకమోని కుంట గ్రామానికి చెందిన ఒంటరి మహిళ గోడన్ల అమృత ఇంటి నిర్మాణానికి కావలసిన రేకులు , నిర్మాణ సామగ్రి నీ జక్కుల జంగయ్య యాదవ్ యువసేన నాయకులు మంగళవారం అందజేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి మద్దతుగా ప్రచారం సందర్భంగా మాకు ఇల్లు లేదనీ ఇంటి నిర్మాణానికి కావలసిన రేకులు నిర్మాణ సామగ్రి అందజేయాలని అమృత స్థానిక నాయకుల ను కోరింది. దీంతో స్పందించిన జంగయ్య యాదవ్ కల్వకుర్తి ఎమ్మెల్యే గా కసిరెడ్డి నారాయణ రెడ్డి గెలిచిన వెంటనే ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు రేకులు , నిర్మాణ సామగ్రి అమృత కొడుకు కు జంగయ్య యాదవ్ యువసేన సభ్యులు నరేష్ యాదవ్ , మల్లేష్ మల్లేష్ లు మెటీరియల్ను అమృతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, కట్ట రాములు, దారా లింగయ్య, గేరే పెద్ద రాములు, ముకురాల శ్రీశైలం పాల్గొన్నారు.

ప్రజా పాలన, ధరణి, వ్యవసాయం అంశాలపై సీఎం సమీక్ష



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా జిల్లా కలెక్టర్లతో ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం, సీజనల్ కండిషన్స్, ఆరోగ్యం, సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, విద్య, లా అండ్ ఆర్డర్, భద్రత సంబంధిత సమస్యతో పాటు యాంటి డ్రగ్ క్యాంపెయిన్ వంటి అంశాలపై చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్, ఆయా ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, సంబంధిత ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్ల పర్వం

- మీ సేవ, ధరణిలో నిలువు దోపిడీ
- క్యూఆర్ కోడ్‌తో అదనపు వసూళ్లు
- ప్రజల జేబులకు చిల్లు
- అధిక వసూళ్లను అరికట్టాలి

ప్రజలకు ప్రభుత్వ సర్వీసులను పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీ సేవ, ధరణి కేంద్రాలు అవినీతి, అక్రమాలకు నిలయంగా మారాయి. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా నేరుగా మీ సేవ కేంద్రాలుకు తమకు సంబంధించిన ధ్రువపత్రాలను తీసుకునేందుకు ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా ఉండాల్సిన మీ సేవ, ధరణి కేంద్రాలు అక్రమ వసూళ్లకు వేదికగా మారాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాలు మరింత అవినీతిగా మారాయని ప్రజల నుండి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే మీ సేవ కేంద్రా నిర్వాహకులు వసూలు చేస్తూ ప్రజలను లూటీ చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు, జిరాక్సులు, స్కానింగ్, అబ్దావిటి, బాండు, రెవెన్యూ స్టిక్కర్ల పేరుతో అందినకాడికి దండుకుంటున్నారు.

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మీసేవ, ధరణి కేంద్రాల అక్రమ వసూళ్ల బాగోతం ఉప్పునుంతల మండల కేంద్రంలోని రెండు మీసేవ కేంద్రాలు, రెండు ధరణి కేంద్రాలు, వెల్టూరు గ్రామంలో ఒక మీ సేవ కేంద్రం నిర్వహణ కొనసాగుతున్నాయి. ఈ కేంద్రాలు ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే ప్రజల నుండి అధికంగా నగదు ప్రజల నుండి వసూలు చేస్తున్నారు.

అసలు ధర కంటే రెట్టింపు వసూళ్లు...

మీ సేవ కేంద్రంలో ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే రెట్టింపు నగదును బహిరంగగానే ఎలాంటి వెనకడుగు లేకుండా వసూలు చేస్తున్నారు. ఈ ధ్రువీకరణ పత్రాలు అనగా ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఈ డబ్ల్యూ ఎస్, ఓ బి సి, తదితర ధ్రువీకరణ పత్రాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 45 రూపాయలు మాత్రమే వసూలు చేయవలసి ఉంది. అయితే మండలంలో ఉన్న మీ సేవ కేంద్రాల్లో ఒక్క ధృవీకరణ పత్రానికి 80 నుండి 100 రూపాయలు బహిరంగగానే వసూళ్లు చేస్తున్నారు. అంతేకాకుండా మీ సేవ కేంద్రాల్లో ఆధార్ సేవా కేంద్రం ఉంది ఆధార్ అప్డేషన్, నూతన ఆధార్ కార్డు కోసం ఆధార్ ల పేర్లు కరప్షన్ కోసం 200 నుండి 300 రూపాయలు వసూళ్లు చేస్తున్నారు. ఇలా అన్ని సర్వీసుల మీద అదనపు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. జిరాక్స్ ల పేరిట మరికొంత నగదు తీసుకుంటున్నారు. ఈసీ, లేట్ రిజిస్ట్రేషన్, బర్త్, డెత్ సర్టిఫికేట్, మ్యుటేషన్, రైతుల పొలాలకు సంబంధించిన పలు రకాల సర్విస్ లు రెట్టింపు ధరల కంటే అధిక ధరలను వసూలు చేస్తున్నారు. ఈ వసూళ్లు అన్ని బహిరంగంగానే జరుగుతున్న అధికారులకు మాత్రం కనిపించడం లేదు. సంబంధిత శాఖ అధికారులు మీ సేవ, ధరణి కేంద్రాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు అని మండల ప్రజలు వాపోతున్నారు.

మీ సేవా, ధరణి కేంద్రాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలి..



ప్రభుత్వం ప్రజలకు సులువుగా అందుబాటులోకి తెచ్చిన మీసేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగదు ఛార్జీలు వసూళ్లు చేయాలి . అధిక చార్జీలు తీసుకోవడం వల్ల ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారు. సంబంధిత శాఖ అధికారులు మీ సేవ, ధరణి కేంద్రాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసా గించి అధిక చార్జీలు వసూళ్లు చేస్తున్న మీ సేవలపై చర్యలు తీసుకొని మీ సేవలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి.

- చింతల నాగరాజు, సీసీఐ(ఎం) మండల కార్యదర్శి, ఉప్పునుంతల.

అధిక చార్జీలు వసూలు చేస్తున్నారు..



నేను పది రోజుల క్రితం ఒక మీ సేవలో మిస్సింగ్ లాస్ట్ డాక్యుమెంట్ కొరకు మీ సేవ సెంటర్ వెళ్తే రిసిప్ట్‌పై రూ.1045 ఉండగా రూ.1445 నగదు వసూలు చేశారు. నా ఒక్కరి సమస్యనే కాదు, ప్రజల అందరి పరిస్థితి ఇలానే ఉంది. పేద ప్రజల రక్తం తాగుతున్న మీ సేవ సెంటర్లపై అధికారులు స్పందించి అధిక ఛార్జీలపై దాడులు నిర్వహించి అరికట్టాలి. ప్రభుత్వం ఊరూరా మీ సేవ కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రయాణం, పని భారం, గంటల తరబడి వేచి చూసే దుస్థితి ఉండదు. ప్రజలకు మరింత సులభంగా, వేగంగా సౌకర్యంగా ఉంటుంది.

- యం.ప్రశాంత్, కంసానిపల్లి గ్రామం.

అధిక వసూళ్లు తీసుకుంటున్నట్లు మా దృష్టికి రాలేదు..



ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఛార్జీలు తీసుకోవాలి. అప్లికేషన్లు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడే పూర్తి చేస్తున్నాం. ప్రజలే స్వయంగా కార్యాలయానికి వచ్చి వారి పనులు పూర్తి చేసుకొని వెళ్తున్నారు. మీ సేవ, ధరణిలో ఫోన్ పే, గూగుల్ పే ద్వారా చెల్లింపులు కొనసాగించాలి. మీ సేవ, ధరణి నిర్వాహకులు అధిక ఛార్జీలు వసూళ్లు చేసినట్లయితే ఆధారాలతో మా దృష్టికి తీసుకురావాలి. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌తో విచారణ చేసి అధిక వసూలు చేసినట్లు నిర్ధారణ రుజువైతే చర్యలు తీసుకుంటాం. అధిక ఛార్జీల పట్ల ప్రజలు తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలి.

- శ్రీకాంత్, తహసీల్దార్ తఉప్పునుంతల మండలం.

సమస్యలు పరిష్కరించకుండా బెదిరింపులు సరికాదు

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు



నవతెలంగాణ కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్ల, ఆయాల సమస్యలు పరిష్కరించాలని సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో నిర్వహించిన ఎమ్మెల్యే క్యాంపు ముట్టడిలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు అధికారులు బెదిరిస్తూ వారికి మెమోలు ఇవ్వడం సరికాదని, చేతనైతే సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పీడీ కార్యాలయంలో ఇన్‌చార్జ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 65ఏళ్ల దాటిన అంగన్వాడీ టీచర్లను, ఆయాలను తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి ఇంటికి పంపాలనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని గత పది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తమ పోరాటాన్ని ఉధృతం చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 15న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యే ఇళ్ల ముట్టడిలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు అధికారులు బెదిరించి వారిని మెమోలు ఇచ్చి వారిని సంజాయిషీ చెప్పుకోవాలని, అధికారులు చెప్పడం వారిని బెదిరించడం అధికారులు మానుకోవాలన్నారు. పోరాటంలో పాల్గొన్న అందరికీ నోటీసులు ఇవ్వాలనుకోవడం కార్మిక వర్గ వ్యతిరేక చర్య అన్నారు. ప్రపంచ చరిత్రలో కార్మిక పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమయ్యాయి. చరిత్ర చెబుతుంటే సమస్యల పరిష్కారం కోసం వెళితే మీరు ఎందుకు వెళ్లారని అధికారులు అనడం సరియైన చర్య కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇచ్చిన మెమోలు వెంటనే వాపస్ తీసుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పీడీ ఆఫీసుల ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు.. సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 19న ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సంబంధించిన నోటీసును అధికారికి ఇచ్చారు. 19న జరిగే ఛలో హైదరాబాద్‌లో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, ప్రధాన కార్యదర్శి చంద్రకళ, సువర్చల, వసంత, సుమతి, సీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించండి'



నవతెలంగాణ-అచ్చంపేట

రెండేళ్లు నిండిన పిల్లలను స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని టీచర్లు తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు. అమ్మ బాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 4, 19 అంగన్వాడీ సెంటర్లలో మంగళవారం అవగాహన కల్పించారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారం పై తల్లులకు వివరించారు. 20వ తేదీ వరకు రెగ్యులర్‌గా కార్యక్రమాలు నిర్వహించను జరుగుతుందన్నారు. 20న అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. పిల్లల ఎదుగుదల అభివృద్ధిపై చర్చించడం జరుగుతుందన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ సూపర్వైజర్ బాలమణి ఆధ్వర్యంలో అమ్మ మాట-అంగన్వాడి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది బాలికల తల్లులు, కిశోర బాలికలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రెండున్నరేళ్లు దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లోని చేర్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో అంగన్వాడీ సిబ్బంది బడిఈడు చిన్నారుల్ని గుర్తించి అంగన్వాడీ కేంద్రంలో చేర్పించేందుకు మండల కేంద్రంలో పలు కాలనీలో తిరిగి చిన్నారులను గుర్తించారు. ఈ నెల 20వ తేది వరకు అమ్మ మాట-అంగన్వాడీ బాట ఉంటుందని సూపర్వైజర్ తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శారద, పద్మ ఆయాలు షహనాజ్, ఆస్మా పాల్గొన్నారు.



అట్టహాసంగా పాలెం డిగ్రీ కళాశాల అటానమస్ సక్సెస్ మీట్



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ఈ నెల 10న యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యూజీసీ) అటానమస్ (స్వయం ప్రతిపత్తి) హోదాను ప్రకటించిన సందర్భంగా కళాశాలలో విజయోత్సవ సంబరాలు అట్టహాసంగా నిర్వహించుకుంటున్నారు. దానిలో భాగంగానే మంగళవారం కళాశాలలో విజయోత్సవ సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యారాణి అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల నివేదిక తెలుపుతూ నాగర్‌కర్నూలు జిల్లాలో ఏకైక అటానమస్ హోదా పొందిన కళాశాలగా ఒక ప్రత్యేకమైన అరుదైన విద్యాసంస్థగా 2024-29 వరకు ఐదేళ్ల పాటు అటానమస్ హోదా కొనసాగుతుందని ఈ అవకాశం నాగర్‌కర్నూలు జిల్లా విద్యార్థులు ఉపయోగించుకోవాలని అందుకు సహకరించిన ప్రో. మనీష్ జోషి, సెక్రటరీ, యూజీసీ, త్వరలో రూ.5.35 కోట్లతో గర్ల్స్ హాస్టల్ నిర్మాణం జరుగుతుందని కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, తెలంగాణ దేవసేన ఐఏఎస్ హామీ ఇచ్చినందున వారికి, జాయింట్ డైరెక్టర్‌లు ప్రో.యాదగిరి, ప్రో. రాజేందర్ సింగ్, అందుకు సహకరించిన సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థుల వల్లే ఇది సాధ్యమయ్యిందని ధన్యవాదాలు తెలుపుతూ ఈ విజయం తమ బాధ్యతను పెంచిందని, అందుకు నిరంతరం కృషి చేస్తామని, ఈ సమిష్టి విజయం పాలెం సుబ్బయ్యకి అంకితమని వారి సందేశంలో తెలిపారు. త్వరలో 4 ఇయర్స్ ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కూడా ప్రవేశ పెట్టబోతున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్, చైర్ పర్సన్, బోర్డు ఆఫ్ స్టడీస్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్, సీనియర్ ప్రొఫెసర్ డి.కరుణ సాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో పాఠాలు శ్రద్ధగా వినాలని వారి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఒక విద్యా సంస్థకు విద్యార్థులు, అధ్యాపకులు, అలుమ్ని మూడు స్థంభాలైతే, విజయం నాలుగో స్తంభంగా నిలుస్తుందన్నారు. అటానమస్, గర్ల్స్ హాస్టల్ తీసుకురావడంలో కృషిచేసిన ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్.విద్యా రాణి, వారికి సహకరించిన అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని అభినందించిన అనంతరం ప్రిన్సిపాల్ కోరిక మేరకు కళాశాల బృందాన్ని ప్రొఫెసర్ కరుణ సాగర్ శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ సిబ్బందిని పాలెం పూర్వ విద్యార్థుల సేవ సమితి, పాలెం పూర్వ విద్యార్థుల సంఘం తరపున ప్రెసిడెంట్ బుడ్డయ్య, బృందం సన్మానించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ పి.శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజు, గాడి సురేందర్, మల్లికార్జున్, శారద టీచరు తదితర పూర్వ విద్యార్థులు, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, మీడియా, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు కళాశాల అలుమిని(పూర్వ విద్యార్థుల సంఘం) సీపీడీసీ కమిటీలతో సమావేశం నిర్వహించి తగు సూచనలు పొందుపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.విద్యారాణి మాట్లాడుతూ అటానమస్ రావడానికి సహకరించిన కళాశాల పూర్వ విద్యార్థుల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.



పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రతినిత్యం ప్రజల క్షేమం కోసం కష్టపడి పనిచేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీ.ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు నిరసన చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఒక్కొక్క గ్రామంలో రెండు నెలల నుండి 9 నెలల వరకు వేతనాలు చెల్లించకుండా బకాయిలు ఉన్నాయన్నారు. 9 నెలలుగా జీతాలు రాకపోవడంతో అప్పులు చేసి కుటుంబాన్ని పోషిస్తూ వారి విధులు నిర్వర్తించాల్సి వస్తున్నదన్నారు. గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ విధానంలో పని చేస్తున్న కార్మికులకు ఇచ్చే 8, 9 వేల జీతం నెలల తరబడి రాకపోతే వారి పిల్లల చదువులు, వారి ఆరోగ్యం రోజు వారీగా తినే తిండి ఎలా గడుస్తుందని ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఇప్పటికైనా బడ్జెట్ రిలీజ్ చేసినందుకు సంతోషిస్తున్నామన్నారు. అయితే ఆ బడ్జెట్‌ను ముందుగా గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చేయాలని ఎంపీడీవో కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు పరశురాములు, నాయకులు బాలస్వామి, కృష్ణ, జంగయ్య చంద్రయ్య, శేఖర్, ఆంజనేయులు, జ్యోతి, ఈదమ్మ , చెన్నమ్మ, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని మంగనూర్ గ్రామానికి సంబంధించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంగళవారం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత కొంత కాలంగా తీవ్ర విద్యుత్ కోతలు ఎదుర్కొంటున్న మంగనూరు ప్రజల సమస్యలను తీర్చడానికి ఆ శాఖా డీఈఈ, ఏఈ తదితర సిబ్బందిని పిలిచి సమస్య తలెత్తడానికి గల కారణాలు, వాటి పరిష్కారానికి తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. మరల ఇలాంటి సమస్యలు ఎదురైతే తీవ్ర పరిణామాలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే తీసుకున్న చర్యల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

గొంతులో మాంసం ముక్క ఇరుక్కుని వ్యక్తి మృతి



నవతెలంగాణ- తెలకపల్లి

గొంతులో మాంసం ముక్క ఇరుక్కుని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కొనిగారి రాజు(35) మంగళవారం మధ్యాహ్నం భోజనం చేస్తుండగా మాంసం ముక్క గొంతులో ఇరుక్కుకోగా వెంటనే గమనిం చిన కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహకారంతో నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపినట్లు తెలిపారు. మృతుడు రాజుకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

19న ఛలో ఐసీడీఎస్ కమిషనర్ కార్యాలయం

కల్వకుర్తి : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈనెల 19న ఐసీడీఎస్ కమిషనర్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు తెలిపారు. ఛలో హైదరాబాద్‌కు సంబంధించిన వినతిపత్రాన్ని స్థానిక సీడీపీఓ వెంకటమ్మకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలను అధికారులు వెంటనే మానుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు మాసమ్మ పాల్గొన్నారు.



చివరి ఆయకట్టుకు..
నీరందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - ధరూర్

చివరి ఆయకట్టుకు నీరందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలంలోని ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి కుడికాలువకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా కృష్ణమ్మతల్లికి పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ర్యాలంపాడు రిజర్వాయర్ నీళ్ల విడుదల చేసి రైతులకు సకాలంలో నీటిని అందిస్తున్నట్టు పేర్కొన్నారు. రైతులు సమన్వయంతో నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వ్యవసాయానికి అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. ప్రస్తుతం వానకాలం కావడంతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమయ్యారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరైన సమయంలో నీటిని విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు సన్న,చిన్నకారు రైతులకు సాగు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఎగువ భాగంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ఐదారు రోజుల్లో జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుకుంటుందని, తనంతరం రిజర్వాయర్లు నింపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి రామకృష్ణ నాయుడు, కాంగ్రెస్ నాయకులు సత్యం రెడ్డి, విక్రమ్ సింహరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డీ.ఆర్ విజయ్, భీమ్‌రెడ్డి , ప్రభాకర్ గౌడ్, డీ.వై రామన్న, ఆనంద్ గౌడ, చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి విజయ్ రెడ్డి, నాగన్న, రంగస్వామి ,కురుమన్న , రాఘవేంద్ర రెడ్డి, శ్రీరాములు, ఆనంద్ రెడ్డి, ఆలీ సురేష్, గోవిందు, ధర్మ నాయుడు, సవారన్న పురుషోత్తంరెడ్డి సంతోష్, పూడూరు చిన్నయ్య రాజు, ఈఈ రహిమొద్దీన్, నీటి పారుదల శాఖ అధికారులు, నాయకులు , కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొహర్రంకు పటిష్ట బందోబస్తు

- మక్తల్ సీఐ చంద్రశేఖర్



నవ తెలంగాణ - ఊట్కూర్

మొహర్రం పండుగ సందర్భంగా మండల కేంద్రంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మక్తల్ సీఐ చంద్రశేఖర్ అన్నారు. మొహర్రం పండుగకు నారాయణపేట జిల్లా ఫోర్స్ తో పాటు ఉమ్మడి జిల్లా నుంచి వచ్చిన మొత్తం 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి ఉట్కూర్ లోని రైతు వేదికలో బందోబస్తుకు వచ్చిన పోలీసులకు భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊట్కూర్ టౌన్‌లో బందోబస్తును మూడు సెక్టార్లుగా విభజించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు . బందోబస్తు ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది సంయమనం పాటించాలని, ఎవరికి ఎక్కడ కేటాయించిన స్థలంలో వారు విధులు నిర్వర్తించాలని సూచించారు. పీర్ల చావడి, మజీద్‌ల దగ్గర, ప్రధాన చౌరస్తాలో పోలీస్ పికెట్స్, పీర్ల ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ డైవర్షన్, మొబైల్ పెట్రోలింగ్, ఫుట్ పెట్రోలింగ్‌లతో పాటు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు . భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున దొంగతనాలు జరగకుండా, ఆకతాయిలాల నుంచి మహిళల రక్షణ, మఫ్టిలో పోలీసులను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. కుల, మతాలకతీతంగా పండుగ జరుపుకోవాలని, ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు . అలగే సోషల్ మీడియా పై (ఫేస్ బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్) పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఇతరులకు ఇబ్బందులు కలిగే విధంగా ఎలాంటి అనుచిత పోస్టులు వైరల్ చేయరాదని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డీఎస్పీ సత్యనారాయణ, ఉట్కూరు ఇన్చార్జ్ ఎస్సై ఎండీ నవీద్, మాగనూరు ఎస్సై ఎండీ అబ్దుల్ ఖాదర్, పోలీసు సిబంది పాల్గొన్నారు.

ఊట్కూర్ పీర్ల మసీద్ వద్ద తనిఖీ



నవ తెలంగాణ - ఊట్కూర్

మొహర్రం పండుగ సందర్భంగా మండల కేంద్రమైన, ఉట్కూర్‌లో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా మంగళవారం డాగ్ స్క్వాడ్, బాంబు విచ్చినకర పోలీస్ బృందం. పీర్ల చావడిల వద్ద, మజీద్ ల దగ్గర, జన సామర్థ్యం గల ప్రదేశాలలో, ప్రధాన చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించారు .

తల్లి,తండ్రుల మనోవేదనను తీర్చిన ఎమ్మెల్యే

మతిస్థిమితం కోల్పోయిన యువకుడిని..
స్వగ్రామానికి రప్పించిన ఎమ్మెల్యే



ధరూర్ : జీవిత చరమాంకంలో తోడు ఉండాల్సిన కొడుకు మతిస్థిమితం కోల్పోయి గ్రామం , జిల్లా , రాష్ట్రం దాటి పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లోని మాల్దా జిల్లా లో రోడ్లపై బంగ్లాదేశ్ దేశ సరిహద్దు లో అనామకుడు గా తిరుగుతున్న జోగులాంబ గద్వాల జిల్లా వాసిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రప్పించారు. వివరాలకు వెళితే గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాములు కుటుంబానికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు తిమ్మప్ప రెండు సంవత్సరాల కింద మతిస్థిమితం కోల్పోయిఎటు వెళ్లాడో తెలియక తల్లి దండ్రులు వెతికిన ప్రాంతం లేదు. కన్న కొడుకు తప్పిపోవడంతో వారికి మనోవేదన మిగిలింది. కొడుకు ఆచూకి కోసం తల్లి దండ్రుల మొక్కని దేవుళ్ళు లేరు. చివరకు వారి మొక్కులు ఫలించాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లోని మాల్దాజిల్లా లో స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వా హకులు తార శంకర్ సమక్షం లో తమ బిడ్డ క్షేమంగా వున్నదని తెలి యడంతో తల్లిదండ్రుల భారం తీరింది. స్వచ్ఛంద నిర్వాహకులు తిమ్మప్పను చేరదీసి రెండు నెలలు ఆయన యోగ క్షేమాలు చూసుకున్నారు. తిమ్మప్పను స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుకు వివరాలు అడిగితే కేవలం ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి పేరు మాత్రమే చెప్పారని అంతర్జాలంలో కృష్ణ మోహన్ రెడ్డి వివరాలు సేకరించి ఎమ్మెల్యే కు ఫోన్ చేసి మాట్లాడారని తార శంకర్ మీడియా ముందు తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి తల్లిదండ్రులకు సమాచారం అందించి సొంత ఖర్చులతో బెంగాల్ రాష్ట్రం నుంచి హైదరాబాద్ కు విమానం లో మతిస్థిమితం కోల్పోయిన తిమ్మప్పతో పాటు స్వచ్ఛంద సంస్థ నిర్వహకులను కూడా రప్పించి వారి సమక్షం లో మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తల్లిదండ్రులకు తిమ్మప్పను అప్పగించారు. తిరిగి రాడు అనుకున్న కన్న కొడుకు కళ్లముందు తమ చెంతకు చేరడం తో ఎమ్మెల్యే కి జీవితాంతం రుణం ఉంటామని తండ్రి రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మతిస్థిమితం కోల్పోయిన తిమ్మప్ప కు మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ నిర్వహుడు తారశంకర్ ను ఎమ్మెల్యే సన్మానించారు.

ఆంక్షలు లేకుండా.. రుణమాఫీ చేయాలి

- అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం

నవతెలంగాణ - నారాయణపేట

ఆంక్షలు లేకుండా రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ మార్గదర్శకాలను విడుదల చేస్తూ ఆంక్షలు విధించడం సరైంది కాదని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. యాదగిరి పేర్కొన్నారు. 2018నుంచి తీసుకున్న రుణాలకు మాత్రమే మాఫీ వర్తిస్తుందని చెప్పడంతో అంతకుముందు బ్యాంకు రుణాలు పొందిన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.పౌర సరఫరాల శాఖ జారీ చేసిన రేషన్ కార్డును కొలమానంగా తీసుకోవడంతో చాలా మంది రైతులు రుణమాఫీకి నోచు కోకుండా పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కుటుంబాలు వేరుపడిన రేషన్ కార్డులు జారీ చేయలేదని, దీంతో చాలా కుటుంబాలు రుణమాఫీకి నోచు కోకుండా పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా రెండు లక్షల పైన రుణమున్న రైతులు ఆపై రూపాయలు ముందే చెల్లించాలని షరతు సరి కాదని , రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు యూనిటీగా తీసుకొని రుణమాఫీ చేయాలని కోరారు.

పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టాలి

- స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా చేపట్టాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి జిల్లాస్థాయి ప్రభుత్వ కార్యాలయాలకు మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు, ఖాళీల వివరాలు, బదిలీ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు నాలుగేళ్ల పాటు ఒకే చోట పనిచేస్తున్నట్లయితే వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలని ఆదేశించారు. రెండేళ్లకు పైబడి విధులు నిర్వహిస్తున్న వారికి బదిలీ ఆప్షన్ ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలోని డీఆర్డీఏ, జిల్లా పరిషత్, సాంఘిక సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, విద్యాశాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఆసుపత్రి, రెవిన్యూ శాఖ, సర్వే ల్యాండ్ శాఖలకు మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న వారు, భర్తీ చేయాల్సిన ఖాళీ పోస్టులు, బదిలీ పై వెళ్లే ఉద్యోగుల వివరాలను ఆయా శాఖల జిల్లా అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. డీఎం సివిల్ సప్లై, నీటి పారుదల శాఖ, ఎస్సీ కార్పొరేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, సబ్ రిజిస్టర్, జిల్లా ట్రెజరీ, పంచాయతీ రాజ్ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు సమీక్షకు హాజరు కాకపోవడంపై అదనపు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సమీక్షకు హాజరు కాని ఆయా శాఖల జిల్లా అధికారుల నుంచి క్యాడర్ స్ట్రెంత్ వివరాల నివేదికను తెప్పించాలని కలెక్టరేట్ ఏవో నర్సింగరావుకు సూచించారు. జోనల్, మల్టీ జోనల్ ల పరిధిలోకి వచ్చే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జీవో నెంబర్ 80 ప్రకారం బదిలీలు, ఆప్షన్లకు సంబంధించి





కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపారు. ఈ సమీక్షలో సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కృష్ణమాచారి, జిల్లా గ్రామీణాఅభివృద్ధి శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సుదర్శన్, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంవో పావని, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి, ఎస్టీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'న్యూట్రిషన్ ఛాంపియన్'ను విజయవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ సమన్వయంతో పని చేస్తూ ప్రజలతో మమేకమై "న్యూట్రిషన్ ఛాంపియన్స్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు సూచించారు. మంగళవారం ఐ.డీ.ఓ.సీ.లోని సమావేశపు హాల్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసూతి శిశు చిన్న పిల్లల పోషణ, పిల్లలలో తీవ్రమైన పోషకాహార లోపం యొక్క సమగ్ర నిర్వహణపై జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని (SAM,MAM,SUW) లోపం, పిల్లల పోషణపై ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. గత కొన్ని సంవత్సరాలతో పోలిస్తే ఇప్పటి వరకు కొంతమేర అభివృద్ధి జరిగిందని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ కలిసి లోప పోషణతో బాధ పడుతున్న పిల్లలను నార్మల్ స్థాయికి తీసుకురావాలని, అదేవిధంగా అనీమియాతో బాధ పడుతున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో గట్టు మండలం వెనుకబడిన ప్రాంతంగా గుర్తించబడిందని, గట్టు మండలంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ఎంతో అవసరమని, అంగన్వాడీ టీచర్, ఎ.ఎన్.ఎం ,ఆశా కార్యకర్తలు కృషి చేస్తే లోప పోషణ తగ్గించవచ్చని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా వారు తీసుకున్న శిక్షణపై అడిగి తెలుసుకున్నారు. లోప పోషణతో ఉన్న పిల్లల తల్లిదండ్రులు పరిశుభ్రతను పాటిస్తూ పిల్లలకు మంచి ఆహారం ఇవ్వాలని, ఆరోగ్య పరీక్షలు చేయించి ఎన్.ఆర్.సి. కి పంపేవిధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీ.డబ్ల్యూ.ఓ. సుధారాణి, జెడ్పీ సీఈఓ కాంతమ్మ, ప్రోగ్రాం ఆఫీసర్ డా. స్రవంతి, డా. రాజు, మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సమీక్షలో నారాయణపేట కలెక్టర్

నవ తెలంగాణ - నారాయణపేట



హైదరాబాద్ లో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంగళ వారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజా పాలన, రైతు రుణమాఫీ, ప్రభుత్వ పథకాలు అమలు, ధరణి సమస్యలు తదితర విషయాలపై సమీక్ష నిర్వహించినట్లు పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో నారాయణపేట జిల్లాకు సంబంధించిన పూర్తి వివరాలను వివరించినట్టు కలెక్టర్ తెలిపారు.

బండరాయి తొలగింపుతో ..
వేలాది ఎకరాలు సస్యశ్యామలం : ఎమ్మెల్యే



మక్తల్ : దశాబ్దాల నుంచి పెండింగ్ లో ఉన్న సంగంబండ రిజర్వాయర్ లెఫ్ట్ లో లెవెల్ కెనాల్ కింద దాదాపు నాలుగు వందల మీటర్ల బండరాయి తొలగింపుతో మక్తల్, మాగనూరు మండలాల పరిధిలో దాదాపు ఏడు వేల ఎకరాలకు పైగా సాగు నీరందుతుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం సంగంబండ రిజర్వాయర్ వద్ద లెఫ్ట్ లో లెవెల్ కెనాల్ నుంచి గ్రావిటీ ద్వారా విడుదల అవుతున్న సాగునీటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మక్తల్ మండలంలోని గుర్లపల్లి, దాసర్ దొడ్డి వనయకుంట, తిర్లాపురం, చందాపూర్, మాగనూరు మండలంలోని పెగడబండ, ఓబ్లాపూర్, పర్మాన్ దొడ్డి, వడ్వాట్ గ్రామాల పరిధిలో దాదాపు ఏడు వేల ఎకరాలకు పైగా సాగునీరందుతుందని తెలిపారు. దాదాపు ఇరవై సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉండగా... తాను ఎమ్మెల్యేగా గెలిచిన పదెనిమిది రోజుల్లోనే బండరాయి సమస్యకు పరిష్కారం తీసుకువచ్చానని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి, పుష్కలంగా పంటలు పండేలా తీర్చిదిద్దడమే ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, కట్టా సురేష్ గుప్తా, గణేశ్ కుమార్, బోయ రవికుమార్, ఆనంద్ గౌడ్, శివరాం రెడ్డి, కావలి తాయప్ప, కేశవరెడ్డి, నాగరాజు, కావలి రాజేందర్, చందాపూర్ వెంకట్రాములు, ఓబ్లేశ్, కల్లూరి రవి కుమార్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో నారాయణపేట జిల్లా విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ - మక్తల్

కరాటేలో నారాయణపేట జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మంగళవారం ఖేలో ఇండియాకు ఎంపికైన విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరాటే వ్యవస్థాపకులు ఇండియా చీఫ్ సలాం బిన్ ఉమర్ మాట్లాడుతూ ఖేలో ఇండియా ఉమెన్స్ ఊషు సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన డ్రాగన్ షోటోకాన్ కరాటే - డు- స్పోర్ట్స్‌లో విద్యార్థులు క్రీడా మెలకువలను కనబర్చారన్నారు. జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు బాగల్కోట్ కర్ణాటకలో జరిగిన సౌత్ జోన్ ఖేలో ఇండియాకు మక్తల్ పట్టణానికి చెందిన విద్యార్థులు అండర్ -16 ఇయర్స్ - 50 కేజీ బాలికల విభాగంలో సాదియా నాజ్మీన్, అండర్ 14 ఇయర్స్ - 35 కేజీ విభాగంలో హరిప్రియ, అండర్ 11 ఇయర్స్ -30కేజీ విభాగంలో హాసినీలు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఖేలో ఇండియాలో మన నారాయణపేట జిల్లా విద్యా ర్థులు ఎంపిక కావడం చాలా గర్వకారణం అన్నారు. మన దేశంలో మహిళలు ఆట పాటల్లో కాకుండా ఊషులో కూడా మంచి క్రీడా నైపుణ్యాలను సాధించి ఖేలో ఇండియా ఎంపికలలో పాల్గొని వారి కంటూ ఒక గుర్తింపును తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం అమ్మాయిలు చదువు వంట గదులకే పరిమితం కాకుండా చాలా క్రీడల్లో చాలా ఉద్యోగాలలో అమ్మాయిలు ముందంజలో ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మహిళలకు ఆత్మరక్షణకు కరాటే, ఊషు, జూడో, లాంటి విద్యను నేర్చుకుంటే మహిళలు, అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాలను కొంతవరకు అరికట్టవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో కరాటే చీఫ్ ఎగ్జామినర్ అంబ్రేష్, కరాటే ఉపా ధ్యక్షులు కే. అంజన్ ప్రసాద్, ఊసు సెక్రటరీ, టోర్నమెంట్ ఇన్‌చార్జ్ మొహమ్మద్ సలీం, కరాటే మాస్టర్లు ధనుష్ , నిహాల్ , ధరణి , నవ్య శ్రీ, మనీష్ , వంశీ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ లో కమ్యూనిటీ హాల్‌ను మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

పీర్లను దర్శించుకున్న ఎమ్మెల్యే..

మండల కేంద్రమైన ఉట్కూర్ లో హసీన్ హుస్సేన్ పీర్ల మజీద్ కు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాటి శ్రీహరి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు , నాయకులు పాల్గొన్నారు.

మొక్కు చెల్లించుకున్న మాజీ కౌన్సిలర్

నవతెలంగాణ - నారాయణపేట

పీర్ల పండుగ సందర్భంగా నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య మంగళవారం తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా హుస్సేన్ సాబ్ పీరు కు ప్రత్యేక పూజలు (కల్మ) చేపట్టి పీర్లకు పూలతో అలంక రించారు. ప్రతి సంవత్సరము మాదిరిగా ఈ సంవత్సరము కూడా మొహరం మాసంలో పీర్ల పండుగను ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో భీమయ్య, జంగిటి వెంకటేష్, కొనంగేరి హనుమంతు, అప్పి స్వామి, పళ్ళ వెంకట్రాములు, మిర్చి వెంకటయ్య, భట్టి తిమ్మప్ప, కాకర్ల శ్రీనివాస్, జంగిటి మల్లేష్, రఘు, మసీదు పెద్దలు మీరం చాంద్, మహబూబ్ అలీ మూడో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ర్యాలీ



మరికల్ : అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మరికల్ పట్టణంలో మంగళవారం అంగన్వాడి, అమ్మ బాటలో రెండున్నర సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలు చేర్పించాలని ముక్తల్ ప్రాజెక్ట్ అధికారి సీడీపీఓ సరోజిని, మరికల్ అంగన్వాడీ టీచర్లు మహేశ్వరి కోరారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారంతో పాటు ఆటపాటల ద్వారా విద్యను అందిస్తామని , పిల్లలకు యూనిఫామ్, పిల్లల్లో సమగ్ర అభివృద్ధి జరిగేలా కార్యక్రమం నిర్వహిస్తున్నామని పిల్లల తల్లిదండ్రుల కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్, కో ఆర్డినేటర్ రాజేష్ కుమార్, మరికల్ పట్టణ అంగన్వాడీ, ఆశా వర్కర్లు , పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ - ఉండవల్లి

భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతులు తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సలీముద్దీన్ కి వినతి పత్రాన్ని అందజేశారు. పోతలపాడు గ్రామంలోని రైతులు తమ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని సాగు చేసుకుంటూ రికార్డుల పేరు నమోదు చేసుకొని మోసగించారని రైతులు లక్ష్మన్న, బీసన్న తదితరులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ భూమిని తమకు రికార్డులో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ధరణిలో భూమి రిజిస్టర్లు నమోదు కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని వినతి



ఉండవల్లి : కోనేరులో రెండు నెలల నుంచి కరెంటు సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థాని కులు అల్లంపూర్ చౌరస్తాలోని విద్యుత్ శాఖ ఏడీ చిన్నమక్కులకి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. విద్యుత్ సమస్యల కారణంగా పంట పొ లాలు మోటర్లు పనిచేయకపోవడం, గ్రామం అంతా అంధకారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చే శారు. పలు ఇబ్బంది ఎదుర్కొంటూ కాలం వెల్లదీస్తున్నామని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపిన స్పందించడం లేదని , దీనిపై విద్యుత్ శాఖ ఏడీకి ఫిర్యాదు చేసినట్లు తెలి పారు. ఆయన స్పందించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఎం చక్ర పాణి రెడ్డి, మాజీ దేవాలయం చైర్మన్ చిన్న కృష్ణయ్య నాయుడు, మల్లెపువ్వు లక్ష్మణ్ , కాంత రెడ్డి , లక్ష్మారెడ్డి , సురేష్ రెడ్డి , రైతులు , స్థానికులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని బీసీ హాస్టల్‌కు ..
భవనం మంజూరు చేయాలి : పీడీఎస్‌యూ

జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో బీసీ సాంఘిక సంక్షేమ హాస్టల్ శిథిలా వ్యవస్థకు చేరిందని, నూతన భవనాన్ని మంజూరు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు కోరారు. మంగళవారం బీసీ సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను పీడీఎస్‌యూ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీంపాషా మాట్లాడుతూ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివ కుమార్, నవీన్ వీరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామరెడ్డి

నవతెలంగాణ - ఉండవల్లి

అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మట్టిమిద్దెలు ప్రమాదపు అంచుల రోడ్ల దగ్గర వాహనదారులు ప్రయాణాలు జాగ్రత్తగా చేయాలని, వర్షాలు కురుస్తున్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. వర్షాల కారణంగా విషజ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత ఆస్పత్రి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. వర్షాలు ఇంకా కొనసాగుతున్నందున అధికారులందరూ మండలకేంద్రాల్లో ఉండే పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉన్నదని పేర్కొన్నారు.